# నవభూమి హైదరాబాద్

29 ఏప్రిల్,2025 మంగళవారం|పేజీలు:6

www.epaper.navabhoomi.in




## ఆపరేషన్ కగార్‌పై జాతీయ స్థాయిలో

# చర్చ జరగాలి



**హైదరాబాద్ ఏప్రిల్ 28 (నవభూమి ప్రతినిధి):** ఛత్తీస్‌ఘడ్ తెలంగాణ సరిహద్దుల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ చర్యలపై రేవంత్‌రెడ్డి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రేవంత్‌రెడ్డితో నిన్న(ఆదివారం) శాంతి చర్చల కమిటీ భేటి అయింది. ఈ భేటిలో రేవంత్‌రెడ్డి దృష్టికి పలు కీలక విషయాలను నేతలు తీసుకువచ్చారు. సామాజిక కోణంలోనే నక్సలిజాన్ని చూస్తామని రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయడానికి తమ కేబినెట్‌లోని మంత్రులతో చర్చించిన తర్వాతే ఓ నిర్ణయానికి వస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**సామాజిక అంశంగానే మావోయిస్టుల సమస్య**

మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల అంశంగా చూడమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సామాజిక అంశంగానే మావోయిస్టుల సమస్యను చూస్తామని చెప్పారు. కాగా ఇవాళ(సోమవారం) మాజీ మంత్రి జానారెడ్డి ఇంట్లో శాంతి చర్చలపై సమావేశం జరిగింది. శాంతి చర్చలపై సీఎం రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో ఫోన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. గతంలో శాంతి చర్చల సమయంలో ఉమ్మడి ఏపీ పార్టీ ఇన్‌చార్జిగా దిగ్విజయ్ సింగ్ ఉన్నారు. ఈ సమావేశం అనంతరం శాంతి చర్చలపై మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గతంలో శాంతి చర్చలు జరిగినప్పటి విషయాలను అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఈ విషయంపై కేకే, జానారెడ్డి, దిగ్విజయ్ సింగ్‌లతో చర్చించినట్లు తెలిపారు. జాతీయ పార్టీలో జాతీయ విధానం ఉంటుందని స్పష్టం చేశారు. కగార్ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

**తర్వాతే ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం**

కగార్‌పై తమ పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి మించిన యోధురాలు లేరని ప్రశంసించారు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరాగాంధీదేనని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వాళ్ల అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారని ఆరోపణలు చేశారు. తనకు ,రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉందని ఉద్ఘాటించారు. తాను ఎవర్నీ నమ్మించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీంలు ఏ రాష్ట్రంలోనూ అమల్లో లేవని తెలిపారు. ఎన్నికలకు చివరి 6 నెలలు తన పాలనపై చర్చ జరుగుతుందని అన్నారు. నిన్నటి వరంగల్ సభలో మాజీ సీఎం కేసీఆర్ తన అక్కసు మొత్తం వెళ్లగక్కారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**కేసీఆర్‌పై ఫైర్...**

పిల్లగాళ్లు అని కేసీఆర్ అన్నారని... మరి వారినేందుకు అసెంబ్లీకి పంపిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ స్పీచ్‌లో పస లేదని విమర్శించారు. సంవత్సరన్నర నుంచి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు తీసుకు వచ్చామని... ఇప్పుడు వాటన్నింటిని సమీక్షిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాను ఇంకా ఇరవై ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాను చట్టప్రకారమే నడుచుకుంటానని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తప్పు చేసిన నేతలను అరెస్ట్ చేయమని ప్రజల నుంచి తమకు డిమాండ్ వస్తోందని చెప్పారు. తాను కమిట్మెంట్ ఇస్తే చేసి తీరుతానని అన్నారు. గతంలో అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పానని... అలాగే ఆయనకు ఇప్పించానని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పుకోవడంలో కొంత వెనకబడ్డామని.. స్పీడప్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికార యంత్రాంగాన్ని స్ట్రీమ్ లైన్ చేశామన్నారు. ఆప్షన్ లేకనే కొంతమంది అధికారులను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఉన్నపళంగా తీసేస్తే పాత విషయాలన్నీ తెలిసేది ఎలా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## పట్టపగలే

# నాలుగు ఇళ్లలో చోరీ

❑ **నిద్రావస్థలో నార్సింగి పోలీసులు**

**మణికొండ, ఏప్రిల్ 28 (నవభూమి ప్రతినిధి):** హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గత కొద్దిరోజులుగా నార్సింగి పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. తాజాగా సోమవారం నాడు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో హైదర్ షాకోట్ విలేజ్, శాంతినగర్ లో దొంగలు రెచ్చిపోయారు. ఒకేసారి నాలుగు ఇళ్లల్లో చోరీలు చేసి విలువైన ఆభరణాలు సామాగ్రిని ఎత్తుకెళ్లిపోయారు. దీంతో నార్సింగి పరిధిలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సోమవారం నాడు హైదర్‌షాకోట్, శాంతినగర్‌లో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను దొంగలు అపహరించుకెళ్లారు. ఆ కాలనీలో నివాసం ఉండే రాజేశ్ ఇటీవల తన కుటుంబసభ్యులతో కలిసి బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లాడు. అతను ఇవాళ తిరిగొచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో కంగారుపడిన రాజేశ్ నార్సింగి పోలీసులను ఆశ్రయించాడు. తన ఇంట్లోని 9.5 తులాల నెక్లెస్, మంగళసూత్రాలు కాజేశారని ఫిర్యాదు చేశారు. కాగా, అప్పటికే దొంగలు చుట్టుపక్కల ఉన్న మరో మూడు ఇండ్లలోనూ చోరీ చేశారు. రాజేశ్ పక్కింట్లో ఉన్న కోమలి ఇంటి తాళాలను పగులగొట్టి బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఇక అదే కాలనీలో ఉండే పట్నం రమేష్ ఇంట్లోని తులం బంగారు ఆభరణాలు చోరి చేయగా, పక్కింట్లో ఉన్న చంద్రారెడ్డి ఇంట్లోని రెండు తులాల బంగారు ఉంగరాలు, రెండు చెవి దిద్దులు, ఓ వెండి గొలుసు చోరీ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగి పరిధిలో ఇలా వరుస దొంగతనాలు జరగడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొంగలు బీభత్సం సృష్టిస్తుంటే కనీసం పెట్రోలింగ్‌ను కూడా సక్రమంగా చేయడం లేదని ఆరోపిస్తున్నారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ, కోకాపేట, నార్సింగి తదితర ప్రాంతాలలో వరస దొంగతనాలు జరిగినట్లు ఇప్పటికే ఫిర్యాదులు ఉన్నాయి. అయినప్పటికీ నిఘా వ్యవస్థను పటిష్టం చేయకపోవడం వల్లే ఇలా వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక ఏర్పాటు చేసి దొంగలను పట్టుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే మరిన్ని ఇళ్లను దోచుకునే అవకాశం లేకపోలేదని అంటున్నారు.

# పెరిగిన అభ్యర్థుల సంఖ్య

■ **లెక్కింపులోనే తేడా వచ్చింది**


■ **ఒకే సెంటర్ నుంచి ఎక్కువమంది ఎంపికవడం తప్పు కాదు**

■ **గ్రూప్-1పై అప్పీల్ పిటిషన్‌లో టీజీపీఎస్సీ**




**హైదరాబాద్-నవభూమి:** గ్రూప్-1 మెయిన్‌కు హాజరైన అభ్యర్థుల్లో తొలుత ప్రకటించిన సంఖ్యకు తుది జాబితాకు మధ్య 10 మంది పెరిగిన మాట వాస్తవమేనని టీజీపీఎస్సీ అంగీకరించింది. తొలుత ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య కంటే ఆ తరువాత శాస్త్రీయంగా సేకరించిన వివరాలను బేరీజు వేశాక ఆ సంఖ్య మరో పది పెరిగిందని హైకోర్టుకు తెలియజేసింది. గ్రూప్-1 నియామకాలను తాతాలికంగా నిలిపివేయాలని ఈ నెల 17న సింగిల్ జడ్జి జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను రద్దుచేయాలని కోరుతూ టీజీపీఎస్సీ ద్విసభ్య ధర్మాసనం ఎదుట అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. టీజీపీఎస్సీ అదనపు కార్యదర్శి సుమతి (నోడల్ ఆఫీసర్ -లీగల్ ) ఈ అప్పీల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు జరిగిన మెయిన్ పరీక్షలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మలాజిగిరి జిల్లాల (మూడు కమిషనరేట్లు) పరిధిలో జరిగాయని తెలియజేసింది. పరీక్షలు పూర్తవగానే సూపరింటెండెంట్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా హాజరైన అభ్యర్థుల సంఖ్యను 21,075 అని ప్రకటించామని పేర్కొంది. ఆ తరువాత అభ్యర్థులు ఉపయోగించిన, ఉపయోగించని జవాబు పత్రాలు ఓఎంఆర్, నామినల్ రోల్స్ మొత్తం విశ్లేషించిన మీదట వారి సంఖ్య 21,085కు పెరిగిందని వివరించింది. పది మంది అభ్యర్థుల సంఖ్య పెరగడం వెనుక లెకింపుల్లో తేడా జరిగిందని తెలిపింది. ఆ మేరకు మళ్లీ ప్రకటన విడుదల చేశామని పేర్కొంది. బీ పూజితారెడ్డి అనే అభ్యర్థిని రీకౌంటింగ్‌లో తేడా ఉందని 60 మారులు తగ్గాయని వినతిపత్రం సమర్పించారని, దీనిని పరిశీలిస్తే కౌంటింగ్‌కు ముందు ఆ తర్వాత కూడా ఆమె మారులు 422.4 వచ్చాయని, ఆమె వినతిపత్రంలో మారులను తారుమారు చేసి ఇచ్చారని అప్పీల్ పిటిషన్‌లో వివరించారు. పరీక్ష కేంద్రాలను గుర్తించడానికి, తనిఖీలు చేయడానికి టీజీపీఎస్సీకి తగిన సిబ్బంది లేకపోవడంతో ఆ బాధ్యతను జిల్లా కలెక్టర్లకు ఇచ్చామని తెలిపారు. కోఠి మహిళా కాలేజీలో పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడంతో ఆ కేంద్రాన్ని మహిళా అభ్యర్థులకు మాత్రమే కేటాయించామని పేర్కొన్నారు. బేగంపేట కాలేజీలో కేవలం మహిళలే ఉన్నారని, కోఠి మహిళా కళాశాలలోని రెండు సెంటర్ల నుంచి ఎకువమంది అర్హత సాధించారన్న ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. 18వ సెంటర్‌లో 5.41 శాతం, 19వ సెంటర్‌లో 4.12 శాతం చొప్పున అభ్యర్థులు అర్హత సాధించడం అసాధారణ విషయమేమీ కాదని అన్నారు. ఒకే సెంటర్ నుంచి ఎకువ మంది ఎంపికవడంలో తప్పేమీలేదని తెలిపారు. ఎస్టీ క్యాటగిరీలో టాప్ ర్యాంకు 206 కాదని, ఎరుకుల సామాజికవర్గానికి చెందిన యువతికి 12వ ర్యాంక్ వచ్చిందని తెలియజేశారు. ప్రిలిమ్స్ రాష్ట్రవ్యాప్తంగా జరిగినందున హాల్ టికెట్లపై జిల్లా, పరీక్ష కోడ్ వేయాల్సివచ్చిందని వివరించారు. అయితే, మెయిన్ పరీక్ష కేవలం జీహెచ్ఎంసీ పరిధిలోనే నిర్వహించినందున కోడ్‌ల విషయంలో అయోమయం ఏర్పడకుండా ఉండేందుకే మళ్లీ వేరే హాల్‌టికెట్లు ఇవ్వాల్సివచ్చిందని వివరించారు. బొమ్మ పూజితరెడ్డి అనే అభ్యర్థి తనకు రీకౌంటింగ్ తర్వాత మారులు తగ్గాయని తప్పుడు వినతిపత్రం ఇచ్చారని, ఆమెపై సర్వీస్ కమిషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీవీఆర్ కాలేజీలో మొదట 984 మంది అభ్యర్థులకు ప్రతిపాదన చేశామని, మహిళా విశ్వవిద్యాలయంలోని పరీక్ష కేంద్రంలో గ్రౌండ్ ఫ్లోర్ ఎత్తు ఎకువగా ఉన్నందున దివ్యాంగులకు ఇబ్బంది అవుతుందని భావించి ఇకడి నుంచి 87 మందిని సీవీఆర్ కాలేజీకి కేటాయించామని టీజీపీఎస్సీ తన అప్పీల్‌లో వివరించింది.

# కేటీఆర్‌కు గాయం..



**హైదరాబాద్-నవభూమి:**జిమ్‌లో వర్కవుట్లు చేస్తుండగా.. ఆయన నడుముకు గాయం అయింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పరీక్షలు చేసిన డాక్టర్లు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఈ విషయాలను స్వయంగా కేటీఆర్ తన ట్విటర్ ఖాతా ద్వారా తెలియజేశారు.

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గాయపడ్డారు. జిమ్‌లో వర్కవుట్లు చేస్తుండగా.. ఆయన నడుముకు గాయం అయింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పరీక్షలు చేసిన డాక్టర్లు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఈ విషయాలను స్వయంగా కేటీఆర్ తన ట్విటర్ ఖాతా ద్వారా తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ‘ జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా.. నడుముకు గాయం అయింది. డాక్టర్లు కొన్ని రోజులు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని మీ ముందుకు వస్తా’ అని పేర్కొన్నారు.

# రవీంద్ర భారతిలో ఘనంగా మహతీ సాహితి కవిసంగమం 5వ వార్షికోత్సవ వేడుకలు



**ఖైరతాబాద్ ఏప్రిల్ 28 (నవభూమి ప్రతినిధి):** మహతీ సాహితి కవిసంగమం 5వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి ఈ సందర్బంగా బెస్ట్ రైటర్స్ అవార్డ్స్ అందజేశారు. అవార్డు గ్రహీతలు పి వి వి ఎన్ రాజా కుమారి ( గుడివాడ) మార్గం కృష్ణ మూర్తి ,లక్ష్మి పద్మజ ,దుగ్గరాము,జోషి. మధుసూదన్( మహబూబ్నగర్) తదితరులకు అవార్డులు అందజేశారు..అవార్డు గ్రహీతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# మల్కాజిగిరి చౌరస్తాలోని ఇందిరా భవన్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయండి

## సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్, బిజెపి నేతలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి లోనే అతిపెద్ద గ్రంథాలయం గత కొన్ని సంవత్సరాలుగా కనుమరుగు అయ్యింది గతంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఉన్న పాత మున్సిపల్ భవనంలో గ్రంథాలయం కొనసాగింది. 2009 వ సంవత్సరం తర్వాత ఇదే స్థలంలో కొత్తగా ఇందిరా భవనం పేరుతో నిర్మించిన ఇక్కడి స్థలంలో కొనసాగిన గ్రంథాలయాన్ని వేరే అద్దె భవనానికి మార్చడంతో మల్కాజిగిరి పట్టణ ప్రజలకు గ్రంథాలయం అందుబాటులో లేకుండా పోయింది. అయితే ప్రతి సంవత్సరం మున్సిపల్ అధికారులు మాత్రం గ్రంథాలయం ఫీజు క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నప్పటికీ ప్రజలకు మాత్రం గ్రంథాలయం సౌకర్యం అందుబాటులో లేకుండా పోయింది. ఇదే క్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ బి శ్రావణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి వెంటనే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అన్ని ప్రాంతాల ప్రజలకు మల్కాజ్గిరి చౌరస్తా లోని ఇందిరా భవనం మధ్యస్థంగా ఉంటుంది. ఇదే ప్రాంతంలో ఉన్న గ్రంథాలయాన్ని తిరిగి ఇక్కడే ఏర్పాటు చేయాలని శ్రవణ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బక్క నాగరాజ్, సునీల్ యాదవ్, సోమా శ్రీనివాస్, జై కృష్ణ, రవి, నందు యాదవ్, మురళి గౌడ్, జె. వెంకటేష్, ప్రభు గుప్త, వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీ సెట్‌లో సత్తా చాటిన హర్షవర్ధన్

**మహాముత్తారం ఏప్రిల్28 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్తంభంపల్లి(పీకే) గ్రామానికి చెందిన మానేటి రాజు కుమారుడు మానేటి హర్షవర్ధన్ టీజీ సెట్ గురుకుల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 205 ర్యాంకు సాధించాడు.

# భూభారతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్-నవభూమి ప్రతినిధి-** శంషాబాద్ మండలంలోని కవేళిగూడ గ్రామం లో భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూమి మీద రైతులకు సరైన న్యాయం జరగడానికి భూభారతి అనే చట్టాన్ని ఏర్పాటు చేశారని అన్నారు ఈ చట్టం ద్వారా రైతులకు ఎక్కడ అన్యాయం జరగకుండా భూములలో సరైన మ్యాపుతో పట్టాలు లభిస్తాయని అన్నారు బదులు కూడా కొత్తగూడా మరికొన్ని గ్రామాలలో భూమికి సంబంధించిన ఇబ్బందులు ఉన్నాయని అన్నారు ఈ ఇబ్బందులను కలెక్టర్ తో పాటు అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు ముఖ్యమంత్రితో కూడా ఇటువంటి ఇబ్బందులను తొలగించాలని కోరినానని అన్నారు ముఖ్యమంత్రి రాబోయే రోజులలో ఇట్టే సమస్యలను తొలగిస్తామని హామీ ఇచ్చారు కనుక







ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రైతులకు ఒక సూచన ఇచ్చారు భూమికి సంబంధించిన ఏదైనా లోటు ఉంటే ఆర్డిఓ లేదా కలెక్టర్ ఎమ్మార్వో దగ్గరికి వెళ్లి సమస్యను పరిష్కారం చేసుకోవాలని ప్రజలను రైతులను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి నీరెడ్డి రాజు మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ప్రభు సాగర్ దండు ఇస్తారి దౌనకర్ గౌడ్ , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సొంత కంపెనీ ఎంప్లాయిస్‌కే టోపీ పెట్టిన నందా ఫుడ్స్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 127 డివిజన్ నంద ఫుడ్స్ అనే పేరు మోసిన కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి వారి జీతాలను కట్ చేసి ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రావట్లేదు. ఏంటా అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని ఎంప్లాయిస్ పేరు తప్పుగా రాయడం ఎంప్లాయిస్ కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ తిరుగుతున్న బాధితులు. ఈరోజు నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిశాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్ (మేడ్చల్





జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్), (%×చీుఖజ% నాయకులు ) నాగరాజ్, (సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ) ఎల్లయ్య కాక, బాల కృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్ మరియు ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో కాంట్రాక్టు ఉద్యోగులదే హవా

- అవినీతికి అడ్డాగా మారిన కార్పొరేషన్
- పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించకుండా వేధిస్తున్న కమిషనర్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 28:(నవభూమి ప్రతినిధి)** మొన్నటిదాకా ఆదర్శ కార్పొరేషన్ ,మోడల్ కార్పొరేషన్ అని గప్పాలు కొట్టుకున్నటువంటి గత పాలకమండలి ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టవలసిన ఎస్ఎండిపి పనులకు మరియు వారి అనుకూల కాంట్రాక్టర్లకు అప్పనంగా కార్పొరేషన్ నిధులు మళ్లించి కనీసం పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇవ్వలేని అప్పుల కార్పొరేషన్ గా మార్చారు, కార్పొరేషన్ ఏర్పడిన ఐదు సంవత్సరాలలో దాదాపు 6 నుండి 8 మంది కమిషనర్లు మారిన కార్పొరేషన్ పరిస్థితి మాత్రం మారడం లేదుకాంట్రాక్టు ఉద్యోగులు అక్రమార్కులకు కొమ్ముకాస్తూ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్న ప్రస్తుతం ఉన్న కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ ఉండడంతోఇప్పుడు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అంటే అవినీతి



అధికారులకు అడ్డాగా మారిందిదాదాపుయేట 60 నుండి 70 కోట్ల ప్రజల దగ్గర నుండి ప్రాపర్టీ టాక్స్ రూపంలో వసూలు చేస్తూ వందల కోట్ల కార్పొరేషన్ బడ్జెట్ ప్రవేశపెట్టి పనులు చేస్తున్నామని చెప్పుకుంటున్నా అధికారులు పనులు మాత్రం జరగకుండానే కాంట్రాక్టర్లు అధికారులు సొమ్ములు పంచుకుంటున్నారు ఏసీ రూములలో కూర్చొని లక్షల రూపాయల ప్రజాధనాన్ని జీతం గా తీసుకొని అనుభవిస్తున్న కార్పొరేషన్ అధికారులు కార్పొరేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండ డానికి ఆహర్నిశ్యం కష్టపడుతూ ఉన్నటువంటి పారిశుద్ధ కార్మికులకు మూడు నెలల జీతం పెండింగ్లో ఉన్న కూడా కమిషనర్ స్పందించకపోవడం పారిశుద్ధ్య కార్మికులను అగౌరవపరచడమే. పరిశుభ్ర కార్మికులను జీతాలు చెల్లించి వెంటనే ఆదుకోకపోతే భారతీయ జనతా పార్టీ వారికి అండగా ఉండి కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ హెచ్చరించారు

# పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలి

- దివ్య శక్తి అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 28, (నవభూమి ప్రతినిధి) :** పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని దివ్య శక్తి అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మయూరి నగర్ పరిధిలోని దివ్య శక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన 28 మంది





ఆత్మ శాంతించాలని దివ్య శక్తి ప్రాంగణంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతాకీ జై, టెర్రరిస్టులు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లి జరగకుండా ఉండాలంటే ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కోఆర్డినేటర్ బెనర్జీ, అసోసియేషన్ నివాసితులు భారీగా పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

## బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,








**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 28:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నందు సుమారు 2.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో ప్రోత్సహించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొంది స్తాయన్నారుఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మినారాయణ, శేషా చారి, దుర్గా రావు, భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, నర్సింగ్ రావు, శ్యామ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, పద్మ, అనిల్, శ్రీదేవి, సరిత, ఉమా, స్వర్ణ, ఎస్.ఆర్.నాయక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సదానంద చారి, ప్రభాకర్, జనప్రియ భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 28:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా నిన్న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ప్రతిఒక్కరికి నాహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ ప్రోత్సాహం, మద్దతు, ఆసక్తి మాకు అపారమైన ఉత్సాహాన్ని, ఎనలేని ఉత్తేజాన్ని అందించాయి. ఈ విజయాన్ని పునాది రాయిగా తీసుకుని బీఆర్ఎస్ పార్టీని మరింత శక్తివంతంగా, ప్రజల ఆశయాలను సాధించే దిశగా ముందుకు తీసుకువెళ్ళనున్నాం అన్న నమ్మకం మాలో మరింత బలపడింది.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో తరలివచ్చి సభను ఘనవిజయం చేసిన నా నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా కార్యకర్తలు, పార్టీ అభిమానులు, కాలనీ సంఘాల నాయకులు, యువత ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు- హృదయపూర్వక ధన్యవాదాలు ఎమ్మెల్యే.కె. పి. వివేకానంద తెలిపారు

# నిజాంపేట్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల మహా ధర్నా

- రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వటానికి హామీ -కార్మికుల-పోరాట ఫలితం
- సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ అశోక్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 28:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య మరియు ఇతర కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాల కొరకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉదయం ఐదు గంటల నుండి కార్మికులు విధులు బహిష్కరించి నిరవధికంగా మహాధర్నా నిర్వహించటం జరిగింది. గత రెండు వారాలుగా వేతనాలు మరియు అనేక సమస్యల పరిష్కారం కొరకు కమిషనర్ గారిని కలిసి రెండు పర్యాయములు వినతిపత్రం సమర్పించి సమస్యల పరిష్కారం కొరకు సామరస్యంగా చర్చించడం జరిగింది. కమిషనర్ గారు వేతనములు ట్రెజరీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆ ప్రక్రియ ఆలస్యం అయినందువలన వేతనాలు సమయా నికి ఇవ్వలేకపోయామని చెప్పారు. కావున సిఐటియు గా ట్రెజరీల నుంచి కాకుండా జనరల్ ఫండ్ నుంచే వేతనాలు ఇవ్వాలని డిమాండ్తో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ అశోక్ మరియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల యొక్క న్యాయమైన సమస్యల పరిష్కారం చేయవలసిన అవసరం కమిషనర్ పై ఉందని తెలియజేశారు. రెండు మాసములుగా జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే జనరల్ ఫండ్ నుంచి ఈరోజే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విధులను బహిష్కరించి చెల్లించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కొంతమంది కార్మికులకు పిఎఫ్ ఎంతో కాలంగా కట్టయ్యి వేతనాలు వస్తున్నప్పటికీ గత నాలుగు ఐదు మాసాలుగా పిఎఫ్ సమస్యలను ఎత్తిచూపుతూ వారికి వేతనాలు చెల్లించటంలేదుఇంతకాలం ఏవిధంగావారికివేతనాలుచెల్లించారనీ ప్రశ్నించారు.ఇదిపచ్చిదుర్మార్గమన్నారు వెంటనే వీరి యొక్క పిఎఫ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేసి వారి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురైనప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ,వారికి భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాలలో దెబ్బలు తగిలి విధులునిర్వహించలేని కార్మికులకు ఆ రోజులన్నిటికీ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.వేసవి అయినందువలన కార్మికులు మండుటెండలో పనిచేస్తున్నారని వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా జిహెచ్ఎంసిలో అమలవుతున్న విధంగా పని గంటలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . మధ్యాహ్నం12 గంటలకల్లా పని బంద్ పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇంతవరకు సక్రమమైన పద్ధతిలో వారాంతపు సెలవులను అమలు చేయట్లేదు అని కచ్చితంగా వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లుగా పని చేస్తున్న స్తున్న కార్మికులకు డ్రైవర్ వేతనం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నిసార్లు విన్నవించిన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ గారి ఆదేశాలతో మేనేజర్ పవన్ కుమార్ గారు ధర్నా ఉద్దేశించి డిమాండ్స్ పరిష్కారం కోసం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. వేతనాలు ట్రెజరీ ద్వారా కాకుండా జనరల్ ఫండ్ నుంచి ఇస్తామని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకు ఈరోజు సాయంత్రం కి ఒక నెల వేతనం వేస్తామని లేనిపక్షంలో మే రెండవ తేదీ రెండు మాసాలు పెండింగ్ వేతనం కార్మికుల అకౌంట్స్ లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారం పది రోజుల్లో కార్మికులకు ఐడి కార్డ్స్ తయారుచేసి ఇస్తామన్నారు. మిగిలిన అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులతో చర్చించి రెండో తేదీ కల్లా రెండు నెలల వేతనం ఇవ్వకుంటే మరల మూడవ తేదీ నుంచి విధులు బహిష్కరించి కార్మికులందరూ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అధికారులకు తెలియజేయడం జరిగింది . ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు యేసు రత్నం , జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ మున్సిపల్ రంగం నాయకులు హరినాథ్ మండల నాయకులు పి శ్రీనివాస్ ధర్నాలో పాల్గొని వారి యొక్క సంఘీభావం తెలియజేశారు. ధర్నా ఉద్దేశించి ప్రగతినగర్ మూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ బి వెంకట రామయ్య , సిఐటియు సీనియర్ నాయకులు జి వెంకటరాజ్యం వారియొక్కసందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పి పెంటయ్య నాయకులు నరసింహ శ్రీను నరసమ్మ పుష్పమ్మ నారాయణ మనీ మహిపాల్ వెంకన్న మద్దిలేటి చెన్నయ్య పాల్గొన్నారు

# ఘనంగా జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య జయంతి మహోత్సవాలు





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** జగద్గురు ఆది శంకరాచార్య జయంతి ఉత్సవములు అంగ, రంగ వైభవం గా, నేటి నుంచి ప్రారంభం అయ్యాయని , అది శంకర భక్త సమాజం, తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ పాశర్ల పాటి శ్రీనివాస బంగారయ్య శర్మ ఒక తెలిపారు, ఉదయం బ్రహ్మశ్రీ సిద్దార్థ శర్మ శిశ్య సమూహం తో వేద పండితులు జరిపిన గణపతి పూజ, పుణ్యహావచనం యాగ శాల ప్రవేశం జరిగింది, అనంతరం బ్రహ్మశ్రీ నోరి నారాయణ మూర్తి రామాయణ వైభవ ప్రవచనం అత్యంత భక్తి శ్రద్ధలతో సాగింది, భక్తుల కోలాటాలు, భజనలు మధ్య జగద్గురు శంకరాచార్యులు విగ్రహాన్ని, సమాజం సీనియర్ సభ్యులు గంటి నాగేష్ శర్మ తీసుకుని రాగ వేద మంత్రాల మధ్య తీసుకుని రాగ, బంగారయ్య శర్మ షోడశ ఉపచార పూజలు జరిపించారు, సాయంత్రం. శ్రీమతి కొండూరి పద్మావతి ,%స్త్ర% డాక్టర్ అనంత లక్ష్మి,, మూర్తి ఇందిర, రమాదేవి ' గీత మూర్తి ', అధ్వర్యంలో శంకర స్తోత్రా పారాయణం సామూహికం గా జరిపించారు, మొదటి రోజున ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మైలవరపు శ్రీనివాస రావు ప్రవచించిన నేటి తరానికి అవసరం నాటి శంకరులే అన్న ఆశం అందరికీ స్ఫూర్తి దాయకం క నిలిచింది

# లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల

## ఎంసెట్ మోడల్ పరీక్ష: మాగంటి ప్రసాద్ బాబు

**భద్రాచలం ఏప్రిల్ 28 నవభూమి ప్రతినిధి:** విద్యార్థులలో పోటీ పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ముందస్తు మోడల్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు అన్నారు. సోమవారం లిటిల్ ఫ్లవర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసెట్ మోడల్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంసెట్ మోడల్ పరీక్షలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా మూడు దఫాలుగా ఈ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షకు విద్యార్థుల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని 110 మంది విద్యార్థులు

# ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్ చేయాలి

## దుండిగల్లో శాంతి ర్యాలీ





**కుత్బుల్లాపూర్ - ఏప్రల్ 28:(నవభూమి ప్రతినిధి )** కాశ్మీర్ లోని పహల్ మ్ లో దాడి జరిపిన ఉగ్రవాదులను ఎన్కౌంటర్ చేయాలని టి పిసిసి ప్రచార కమిటి సభ్యులు ఎల్ నర్సింహగౌడ్ అన్నారు.ఈ లాంటి మున్ముందు జరుగ కుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ డిమాండ్ చెశారు. దుండిగల్ లోప్రహగల్లో జరిగిన ఉగ్రవాదుల దాడి లో మరణించిన భారతీయులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈరోజు దుండిగల్ గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్ ఎల్ నరసింహ గౌడ్. మాజీ ఎంపీపీ సిహెచ్ వెంకటేశం.ఏ శ్రీధర్ గౌడ్ టి భాను ప్రసాద్ గౌడ్. తలారి రాజు.పిట్ట లక్ష్మణ్ ముదిరాజ్ .తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమించిన కాసార్ అపార్ట్ మెంట్ యాజమాన్యంపై చర్యలు



**కుత్బుల్లాపూర్ - ఏప్రల్ 28:(నవభూమి ప్రతినిధి )** సూరారం డివిజన్ పరిధిలోని మెట్టికానిగూడెం నుంచి సూరారం వేళ్ళే దారిలో కాసార్ అపార్ట్ మెంట్ యాజమాన్యం ఫుట్ పాత్ర పేరుతో రోడ్డుకు ఆక్రమించాడంతో వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయం కమీషనర్, గా,జులరామారం టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ మెట్టు కాని గూడెం ప్రజలు డిమాండ్ చేశారు

# దారి దోపిడి ముఠా అరెస్టు

- నిందితుల నుంచి రూ.5,25,000నగదు, నకిలీ రివ్వాల్వర్, కారు,7 సెల్‌ఫోను, కత్తి స్వాధీనం చేసుకున్న పోలీసులు
- పరారీలో నిందితులు



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 28:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పియస్ పరిధిలో ఓ వ్యక్తిని పిస్టల్ తో బెదిరించి డబ్బులు దోచుకున్న 6గురుదారి లో దోపిడీ ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన దుండిగల్ పోలీసులు తెలిపారు..నిందితుల దగ్గర నుండి 5,25,000 నగదు నకిలీ రివాల్వర్ ఒక కత్తి, కారు, 7సెల్ ఫోన్లు స్వాదీనం 5 సంవత్సరాల క్రితం వినోద్ కుమార్, తరుణ్ ల వ్యాపార లావాదేవీల మధ్య 50 లక్షలు పెట్టుబడి పెట్టిన తరుణ్.. వ్యాపారం నుండి తప్పుకొని న్యూజలాండుకు వెళ్లిన వినోద్ వినోద్ బిట్ కాయన్ లో బాగా సంపాదించాడని అతని నుండి డబ్బులు రాబట్టాలని భావించిన తరుణ్..పథకం ప్రకారం వినోద్ ను డమ్మీ పిస్టల్ తో బెదిరించిన తరుణ్ గ్యాంగ్.బలవంతం గా వినోద్ దగ్గర నుండి 5,25,000 డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించుకున్న ముఠా..పోలీస్ లకు పిర్యాదు చేసిన వినోద్..ఈ ప్లాన్ లో భాగంగానే వినోద్ ఉంటున్న అపర్ణ గేటేడ్ కమ్యూనిటీ నుండి తన కార్ లో బయటకు వచ్చేది గమనించి అతడి కార్ ను వెంబడించి బౌరంపేట్ లో గల స్నేక్ పార్క్ వద్ద వినోద్ ప్రయాణిస్తున్న కార్ ను బలంగా ఢీకొట్టి తమవద్ద నున్న రివాల్వర్ తో బెదిరించారు సందీప్,వివేక్ లు..అనంతరంవీరి కార్ లో వినోద్ ను కిడ్నాప్ చేసి మేడ్చల్ తీసుకెళ్లిన క్రమంలో దేవేందర్ అనే వ్యక్తి వచ్చి అతడి "బిట్ కాయిన్" బిజినెస్ పరిశీలించి వినోద్ కి బిట్ కాయిన్ లో పెట్టుబడి ఏంలేదని గ్రహించి నిఖిల్ అకౌంట్ కు వినోద్ అకౌంట్ నుండి అక్రమంగా 5.25లక్షలు ట్రాన్స్ఫర్ చేసి వినోద్ ను మరోచోట దింపి పరారయ్యారు..తీసుకున్న నగదునుసందీప్,మణిదీప్,దేవేందర్,మనోజ్ లు సమానంగా పంచుకుని ఉడాయించారు..ఈ విషయంలో భాదితుడు నుండి కేసునమోదు చేసుకున్న పోలీసులు పక్కా సమాచారంతో వీరిని అరెస్ట్ చేశారు.. %యా%5 మనోజ్,%యా%7తరుణ్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు

# కుత్బుల్లాపూర్‌లోని జంట సర్కిల్‌లో ప్రజావాణి కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 28:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిల్ లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.సురారంకాలనీలోని సిజిఎం చర్చి ప్రక్కన ఉన్న ప్రభుత్వం స్థలాన్ని జిహెచ్ఎంసి అదీ కారులు స్వాధీనం పర్చుకొని అభివృద్ధి చేయాలనీ సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. దయానంద నగర్‌లో పార్కును అభివృద్ధి చేయాలని అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. సూరారం కట్టమైసమ్మ లింగం చెరువును చెత్త చెదారం లేకుండా శుద్ధ చేయాలని గాజులరామరం కమీషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు తొలగించాలి

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్
- జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్‌కు వినతి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 28, (నవభూమి ప్రతినిధి) :** ప్రభుత్వ భూములు కబ్జా చెసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ లొ సర్వే నెంబర్ 57, 336 గల అలాగే డివిజన్ లో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డివిజన్ అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావ్ తో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ప్రజావాణి లో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు వ్యక్తుల దౌర్జన్యాలు, ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయన్నారు. రాత్రికి రాత్రే ఇండ్లను కూలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. ప్రవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు వేసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్ లొ ఉన్న ఎల్లమ్మబండ హిందు స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి ప్రజలకు త్వరతగతిన అందుబాటులో తేవాలని అన్నారు. డివిజన్ లొ డ్రైనేజ్, మంచినీటి సమస్యలను కూడా పరిష్కరించాలని కమిషనర్ ని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న బీజేపీ



**ఎల్లారెడ్డిపేట, ఏప్రల్ 28:(నవభూమి ప్రతినిధి )** రాజ్యాంగ స్ఫూర్తిని బీజేపీ దెబ్బతీస్తూ.. అప్రజాస్వామిక పాలనను కొనసాగిస్తోందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగంలు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ గ్రామాల్లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వారు పార్టీ శ్రేణులతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేశారు. గ్రామాల్లోని మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తోందన్నారు. రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల సాధన దిశగా అడుగులు వేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, సాహెబ్, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబు, బాలయ్య, శ్రీనివాస్, పద్మారెడ్డి, బాల్‌రెడ్డి, కిష్టారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కిషన్, బుచ్చాగౌడ్, రాజేందర్, సుదర్శన్, మహేందర్, బాబా, బాలపోశయ్య, పర్శరాములు,

# మున్సిపల్ కార్మికులకు బకాయిపడ్డ వేతనాలను తక్షణమే చెల్లించాలని బిజెపి నాయకుల ధర్నా



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 28(:నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ కార్మికుల పెండింగ్జీతాలుచెల్లించాలని మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని తెలుసుకున్న బీజేపీనాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. బాచుపల్లి మండల అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ వేతనాలు రాక ఖర్చులకి ఇబ్బంది పడుతున్న కార్మికులకు అండగా ఉంటామని చెప్పారు.ఈ రోజు సాయంత్రం వరకు కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు,కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్ బిజెపి నాయకులు సురేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కోర్టు మోడల్ భవన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 28(:నవభూమి ప్రతినిధి)** కక్షిదారుల సంఖ్య పెరుగుతున్న క్రమం లో జిల్లా కోర్టు మోడల్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యా ప్తంగా నిర్మించే కోర్టు భవనాలన్నింటికి ఒకే విధంగా నిర్మాణ రూపకల్పన చేసి 'న్యాయ నిర్మాణ్'గా నామకరణం చేశారు. ప్రస్తుతం పాత కోర్టు సుముదాయం కక్షిదా రులు, న్యాయవాదులు, పోలీసులు, ఇతరులతో రద్దీగా మారింది. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని సిరిసిల్ల పట్టణంలో 5.1ఎకరాల స్థలంలో జిల్లా కోర్టు భవన సముదాయా న్ని నిర్మించడానికి ప్లాన్ సిద్ధమైంది. ఇందులో భాగంగా రోడ్లు, భవనాల శాఖ ఇంజ నీరింగ్ అధికారులు హైకోర్టు ఆదేశాల మేరకు జీ ప్లస్5 అంతస్థులతో 12కోర్టుల నిర్మా ణానికి రూపకల్పన చేశారు. ఈ మోడల్ జిల్లా కోర్టు భవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.86.74కోట్లు కేటాయించింది. నూతన కోర్టు భవనం నిర్మాణానికి ప్రణా ళికలు సిద్ధం కావడంతో కోర్టు వ్యవహారాలు అద్దె భవనంలోకి మారనున్నాయి.

పాత తాలుకా కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలో 1973లో మున్సిఫ్ కోర్టును ప్రారం భించారు. 52సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన మున్సిఫ్కోర్టు పాత భవనం శిథిలా వస్థకు చేరింది. ఇందులో కక్షిదారులు, న్యాయవాదుల సంఖ్య పెరగడంతో ఇరుకిరుకు గా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లాగా రూపాంతరం చెందిన తర్వాత సిరిసిల్లకు జిల్లా కోర్టు, 1వ అదనపు సెషన్స్ జిల్లా కోర్టుతో పాటు పోక్సో కోర్టు, అదనపు జూని యర్ సివిల్ జడ్జి, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరయ్యాయి. ఈ విధంగా కోర్టుల సంఖ్య పెరగడంతో పాత భవనాలు ఏమాత్రం సరిపోవడంలేదు. మరోవైపు పాత భవనంలో న్యాయవాదులకు, కక్షిదారులకు మూత్రశాలలు లేవు. వీట న్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం జిల్లా కోర్టు సమీకృత భవన సముదాయం నిర్మాణానికి రగుడు సమీపంలో 10ఎకరాలు కేటాయించింది. సిరిసిల్ల పాత కోర్టు 5.1ఎకరాల స్థలం ఉన్నందున కొత్త భవనం అనువైనదని గుర్తించి నిర్మాణానికి రూప కల్పన చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 5.1ఎకరాల స్థలంలో రూ.86.74 కోట్లతో అధు నాతన హంగులతో 'న్యాయ నిర్మాణ్' సమీకృత భవన సముదాయానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. జీ ప్లస్ 5 విధానంలో భవన సముదాయాన్ని నిర్మించడానికి రూపకల్పన చేశారు. ఇందులో 12కోర్టు హాళ్లు, ఆఫిసర్స్ చాంబర్స్, ప్రతి ఫోర్లో బార్ అసోసియేషన్ హాలు, టాయిలెట్స్, కక్షిదారుల చాంబర్, విజిటర్స్ చాంబర్లను మోడల్ విధానంలో నిర్మించడానికి రూపొందించారు. ప్రతి ఫ్లోర్కు వెళ్లేందుకు కక్షిదా రులకు ఒక లిఫ్ట్, న్యాయవాధికారులకు ఒక లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నారు. గ్రౌండు ఫ్లోర్లో పూర్తిస్థాయిలో పార్కింగ్ సౌకర్యం కల్పించడానికి నిర్ణయించారు. ఇందులో ప్రస్తుతం ఉన్న జిల్లా కోర్టు, 1వ అడిషనల్ సెషన్స్ జిల్లా కోర్టు, పోక్సో కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, 1వ అదనపు జూనియర్ సివిల్ కోర్టు, 2వ అదనపు జూనియర్ సివిల్ కోర్టులతో పాటు భవిష్యత్తులో మంజూరయ్యే మరో ఆరు కోర్టులు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా న్యాయ నిర్మాణ్ భవనాన్ని నిర్మించడానికి టెండర్లు పిలిచారు. జూలై రెండో వారంలో నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేసేందుకు సిద్ధం చేస్తున్నారు.

# పహాల్గామాలో మృతి చెందిన వారిని అమరవీరులుగా ప్రకటించాలి

- జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్





**కూకట్పల్లి, ఏప్రిల్ 28, (నవభూమి ప్రతినిధి) :** పహాల్గామా లో మృతి చెందిన వారిని అమరవీరులుగా ప్రకటించాలని జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..సోమవారం కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొని శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీ శేరిలింగంపల్లి నుండి మియాపూర్ మీదుగా కూకట్ పల్లి మెట్రో గ్రౌండ్ లో ముంగిపు సభ జరిగింది. ఈ సందర్భంగా ఎరవెల్లి జగన్ మాట్లాడుతు ఈ శాంతి ర్యాలీలో మా భారతదేశం పై దాడి చేస్తుంటే చూస్తూ ఊరుకోం అని పాక్ కు వార్నింగ్ ఇచ్చారు. ప్రవీణ్ పగడాల మరణం విషయం లో సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని భారతదేశ పౌరులకి పిలుపునిచ్చారు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు, స్లొగన్స్ ఇచ్చారు. భారీ సంఖ్యలో పెద్ద ఎత్తున అన్ని చర్చ్ యూత్, సంఘ పెద్దలు పాల్గొన్నారు. తదనంతరం భారతదేశం, తెలంగాణ రాష్ట్రం భద్రత, క్షేమం, అభివృద్ధి, నాయకుల కోసం, అధికారుల కోసం ముగింపు సభలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ ఫెల్లోషిప్ ప్రెసిడెంట్ పి.ఎల్.ప్రసాద్, రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, వైసీపీ మైనర్టీ విభాగం అధ్యక్షులు పాస్టర్ జార్జ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం యేసుపాదం, బీజేపీ దళిత మోర్చా దేవ సహాయం చిన్న, అడ్వాకెట్ చిందం శ్రీకాంత్, కుత్బుల్లాపూర్ పాస్టర్ అసోసియేషన్ రెవ. చిట్టిబాబు జాన్ క్రీస్తు దాస్, సన్నీ, నవీన్, రూబెన్, సాగర్, మాణిక్యం, జాన్, జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ నుండి విద్యార్థులు ప్రవీణ్, హనోక్, ప్రిన్స్, ప్రభుకుమార్, ఎస్తేర్, అశ్విని, మేరీ, ఆనంద్, బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

# నీటి బొట్టు.. ఒడిసి పట్టు

- ఇంకుడుగుంతలు తవ్వేందుకు అనువైన సమయం
- అవగాహన లోపంతో ముందుకు రాని ప్రజలు
- మున్సిపాలిటీల్లో నెరవేరని లక్ష్యం
- ప్రజలకు అవగాహన కల్పించాలని నిపుణుల సూచన

**జగిత్యాల, ఏప్రిల్ 28(:నవభూమి ప్రతినిధి)** ఇంకుడు గుంతలను నిర్మించి ప్రతి నీటి బొట్టును ఒడిసి పడితేనే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయవచ్చు. భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంటింటా ఇంకుడు గుంతలు తవ్వించాలని ప్రభుత్వం గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే మున్సిపాలిటీల్లోనూ, ఇతర సామాజిక స్థలాల్లోనూ వీటిని తవ్వించాలని సూచించింది. ఐదేళ్ల కిందట పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసింది. కానీ అప్పటి నుంచి నేటి వరకు పనుల జాడే లేకుండా పోయింది. వర్షపు నీరంతా మురుగు కాల్వల్లో వృథాగా పోతోంది. ఇళ్లలోనూ ఇంకుడుగుంతల నిర్మాణానికి ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడంతో చాలా మంది ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇళ్లలో నిర్మించిన వాటిని బాగు చేయడంతో పాటు కొత్తవాటిని నిర్మిస్తే ప్రతి నీటి బొట్టును వృథా కాకుండా అరికట్టే అవకాశాలున్నాయి.

**స్థలమున్నా స్పందన కరువు**

జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో విశాలమైన స్థలం ఉంది. ఆయా ప్రాంతాల్లో వీటిని తవ్విస్తే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవకాశం కలుగుతుంది. మూడేళ్ల కిందట సర్కారు మున్సిపాలిటీల వారీగా లక్ష్యాలను విధించింది. జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో సుమారు 3 వేల ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు గతంలో సూచించారు. ఒక్కో యూనిట్కు సుమారు రూ.6 వేల నుంచి రూ.8 వేల దాకా ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్రధానంగా ప్రభుత్వ స్థలాలు, బస్టాండ్లు, వ్యవసాయ మార్కెట్లు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, నీటి ట్యాంకులు ఇతర ప్రభుత్వ స్థలాల్లో వీటిని ఏర్పాటు చేయాల్సి ఉంది. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు లక్ష్యం విధించినా, కనీసం పదిశాతం కూడా కార్యరూపం దాల్చలేదు. పలు మున్సిపల్ కార్యాలయాలతో పాటు, ఎంపీడీవో, పోలీసు స్టేషన్, రెవెన్యూ కార్యాలయాల ఆవరణలో నిర్మించిన ఇంకుడుగుంతలు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. జిల్లా కేంద్రంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

**నీటి ఎద్దడితో సతమతం..**

ఎండలతో భూగర్భ జలాలు మరింత లోతుకు పడిపోయాయి. గతంలో తవ్విన వాటిని సత్వరం బాగు చేసి వినియోగంలోకి తీసుకువస్తేనే నీటి వృద్ధికి మార్గం సుగమం అవుతుంది. ఆయా మున్సిపాలిటీల్లోని పలు వార్డుల్లో నీటి ఎద్దడి చాయలు కనిపిస్తున్నాయి. పలు కాలనీల్లో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ఆరు వందల నుంచి ఎనిమిది వందల అడుగుల లోతు బోర్లు తవ్వినా చుక్క నీరు రావడం లేదు. దీంతో యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గృహాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు తవ్వేందుకు ఇదే సరైన సమయమని సంబంధిత అధికార వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం ఇంకుడుగుంతలు ఏర్పాటు చేస్తే రానున్న వర్షాకాలంలో ప్రతీ నీటిబొట్టును పొదుపు చేసుకునే అవకాశాలు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు.

**కొరవడిన భాగస్వామ్యం...**

వానాకాలంలో అన్ని చోట్లా వర్షపు నీరు ప్రధాన రహదారులు, ఇళ్లలోకి చేరి కునుకు లేకుండా చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో విరివిగా ఇంకుడు గుంతలను తవ్విస్తే ఎద్దడి సమస్యను అధిగమించడంతో పాటు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉంటుంది. ఒకటిన్నర మీటర్ల లోతు, రెండున్నర మీటర్ల వెడల్పు, లేదా రెండు మీటర్ల లోతు, మూడు మీటర్ల వెడల్పు ఉండేలా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకోసం వార్డుల వారీగా కమిటీలు కూడా పూర్తి చేయాలని గతంలో సూచించినా అడుగు ముందుకు పడలేదు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన అధికారులు స్థలాల ఎంపికను చేపట్టాల్సి ఉన్నా దృష్టి సారించడం లేదు. ఇంకుడుగుంతల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సి ఉంది. పాత గృహాల్లోనూ, కొత్త ఇళ్ల నిర్మాణాల్లోనూ తవ్వించడంపై దృష్టి సారించి ఆ దిశగా ప్రజలల్లో మార్పు తీసుకొని వస్తేనే భవిష్యత్తులో నీటి సమస్యలు ఎదుర్కొనే వీలు కలుగుతుంది.

# చదువుల తల్లికి ప్రభు దయాల్ ప్రోత్సాహం

**రామవరం ఏప్రిల్ 28 నవభూమి:** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 2024 లో పదవ తరగతి చదివిన హిమబిందు ఆనాడు 8.2 జిపిఏ సాధించి పేరొందిన విద్యాసంస్థ అయిన తెలంగాణ గురుకుల సంస్థలో ఇంటర్మీడియట్లో ఎంపీసీ ఉచిత సీటును సాధించింది. తండ్రి సుతారి మేస్త్రి, ఇటీవల ప్రభుత్వ%శీ% విడుదల చేసిన జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 458/470 (97 శాతం) సాధించినందున హిమబిందును ప్రోత్సహిస్తూ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ యం, ఎంఈఓ అయిన డాక్టర్ ప్రభుదయాల్ నూతన వస్త్రాలు, రాత పుస్తకాలు, క్యాష్ అవార్డును సోమవారం అందజేశారు. హిమబిందు తల్లికి సైతం చీరను బహుకరించారు.